విశాలాంధ్ర



శ్రీ పొట్టిశ్రీరాములు

నెల్లూరు జిల్లా

గురువారం 4, ఏప్రిల్ 2024 4పేజీలు

వాహన తనిఖీలు నిర్వహించిన ఆర్ఓ

విశాలాంధ్ర బ్యూరో–నెల్లూరు : సార్వత్రిక ఎన్నికల విధుల్లో భాగంగా నెల్లూరు సిటీ అసెంబ్లీ నియోజకవర్గం 117 రిటర్నింగ్ అధికారి వికాస్ మర్మత్, ఐ.ఏ.యస్., చెక్ పోస్టు నిర్వహణ బాధ్యతలలో భాగంగా వాహన తనిఖీలను నిర్వహించారు. స్థానిక సాలు చింతల ప్రాంతం, వెంకయ్య స్వామి దేవాలయం మార్గంలో నగరంలోకి వస్తున్న ప్రయాణికుల వాహనాలను, వారి బ్యాగులను ఆర్.ఓ. బుధవారం తనిఖీ చేశారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోఉన్నందునమద్యం,నగదు, మారణయుధాలను వాహనాలలో రవాణా చేయడం చట్టరీత్యా నేరం అని ప్రయాణికులకు ఆర్ఓ.తెలియజేసారు. అక్రమ మద్యంరవాణా, ఓటర్లకు నగదు పంపిణీ వంటి చర్యలపై తగిన ఆధారాలతో మొబైల్ ద్వారా సి

విజిల్ యాప్ సహాయంతో ఫిర్యాదు చేయాలని రిటర్నింగ్ అధికారి ప్రజలకు సూచించారు. ఈ తనిఖీల్లో 3వ నగర పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు, ఎన్నికల ఫ్లైయింగ్ స్క్వాడ్ శివకృష్ణ బృందం పాల్గొన్నారు.

కేంద్ర ఎన్నికల సంఘం గురించి చరిత్ర ఇదే !

- 1950 జనవరి 25 ఏర్పాటు
- మొదటి కమిషనర్ సుకుమార్ సేన్

విశాలాంధ్ర – కొండాపురం :: భారత రాజ్యాంగం ఏర్పరచిన స్వతంత్ర వ్యవస్థ భారత ఎన్నికల సంఘం. ఎన్నికలను సజావుగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు ఈ స్వతంత్ర వ్యవస్థ పనిచేస్తుంది. ఎన్నికలకు సంబంధించి స్వతంత్రంగా నిర్ణయాలు దేశవ్యాప్తంగా జరిగే ఎన్నికల సమయంలో సుమారు 50 లక్షల మంది ఉద్యోగుల సేవలు వినియోగించ ుకుంటుంది.1950 జనవరి 25న భారత ఎన్నికల సంఘం ఏర్పాటయింది. దేశంలో రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, పార్లమెంట్, రాష్ట్ర శాసనసభలు, శాసనమండలి తదితర ఎన్నికలను భారత ఎన్నికల కమిషన్ నిర్వహిస్తుంది. ఎన్నికల కమిషన్ అధినేతను ప్రధాన ఎన్నికల కమిషనర్ అంటారు. మొదట్లో ఒక కమిషనరే ఉండేవారు. ప్రస్తుతం ముగ్గురు కమిషనర్లు బాధ్యతలు నిర్వ హిస్తున్నారు. 1950 మార్చి 21 నుంచి 1958 డిసెంబర్ 19 వరకు సుకుమార్ సేన్ మొదటి ప్రధాన కమిషనర్ గా బాధ్యతలు నిర్వహించారు.దేశంలో మొదటిసారి సాధారణ ఎన్నికలను హిమాచల్ ప్రదేశ్ లో నిర్వహించారు. ఈ సంఘం 1950లో ఏర్పాటు చేయబడినందులకు గుర్తుగా ఎన్నికల సంఘం ఉచిత సహాయ నెంబర్ 1950 పెట్టడం జరిగింది.

ఈనెల14వరకు ఓటు నమోదుకు అవకాశం

జిల్లా ఎన్నికల అధికారి హరి నారాయణన్

విశాలాంధ్ర బ్యూరో–నెల్లూరు : భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ఈనెల 14వ తేదీ వరకు ఓటరుగా నమోదు చేసుకునేందుకు అవకాశం ఉందని, అప్పటివరకు వచ్చిన ఓటరు నమోదు దరఖాస్తులను మాత్రమే పరిగణలోకి తీసుకుంటామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరి నారాయణన్ రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలిపారు. బుధవారం కలెక్టరేట్లోని ఎస్ ఆర్ శంకరన్ విసి హాల్లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదలైననేపథ్యంలో ఈనెల14 వరకు తమకుఅందిన ఫామ్ 6, 6ఎ, 8 దరఖాస్తులను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 20,44,815 మంది ఓటర్లు గా నమోదయి ఉన్నారని కలెక్టర్ చెప్పారు. జిల్లాలో 7971 ఫామ్ 6దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయని,వీటిని పరిష్కరించేందుకు చర్యలు చేపట్టామన్నారు. మే 13 పోలింగ్ రోజున ఓటరు జాబితాలో చిన్న చిన్న తప్పులు, ఫోటోలు సరిగా లేకపోయినా భారత ఎన్నికల సంఘం సూచించినపది గుర్తింపు కార్డులో ఏదైనాఒక గుర్తింపు కార్డు చూపి ఓటు హక్కును వినియోగించుకోవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు. నెల్లూరు రూరల్ పరిధిలోని ప్రియదర్శిని ఇంజనీరింగ్ కళాశాలలో జిల్లాలోని 8 అసెంబ్లీ నియోజకవర్గాలు, ఒక పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించిన ఓట్ల లెక్కింపుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ చెప్పారు. పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ కూడా ఈ కళాశాలలోని చేపట్టనున్నట్లు చెప్పారు.రాజకీయ పార్టీల ప్రతినిధులందరూ ఎన్నికల సంఘం నిబంధనలను పూర్తిగా అవగాహన చేసుకోవాలని, జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని అమలు చేసేందుకు సహకరించాలని కోరారు. వ్యక్తిగత విమర్శలతో పాటు కుల,మతాల ప్రస్తావన లేకుండా ప్రచారం చేసుకోవాలని సూచించారు. అన్ని రాజకీయ పార్టీలకు నామినేషన్ పత్రాలను అందజేశామని,వీటిని క్షుణ్ణంగా పరిశీలించి ఎటువంటి తప్పులు, పొరపాట్లు లేకుండా పూర్తిచేయాలని సూచించారు. భారీ ర్యాలీలు, సభలు, ప్రచారాలకు ముందస్తుగానేసంబంధిత ఆర్వో వద్ద అనుమతి తీసుకోవాలని సూచించారు. ప్రచారంలోవినియోగించే వాహనాలకు కూడా అనుమతులు తీసుకోవాలని చెప్పారు. సోషల్మీడియాలో ప్రచురించే రాజకీయపార్టీల,అభ్యర్థులప్రకటనలకు ఎంసిఎంసి నుంచి తప్పనిసరిగా ముందస్తు అనుమతి తీసుకోవాలని పేర్కొన్నారు. తమ పరిధిలోని అన్ని అనుమతులను కూడా ఎటువంటి జాప్యం లేకుండా సకాలంలో మంజూరు చేస్తున్నట్లు, పార్టీల అభ్యర్థులందరూ కూడా ముందస్తు అనుమతులు తీసుకుని జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి పక్కాగా అమలు చేసేందుకు జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో డిఆర్ఓ లవన్న, సమాచార శాఖ డిప్యూటీ డైరెక్టర్ సదారావు, రాజకీయ పార్టీల ప్రతినిధులు వైయస్సార్సీపి నుంచి మురళీధర్ రెడ్డి, జి నారాయణ, టిడిపి నుంచి సురేంద్రబాబు, బిజెపి నుంచి శ్రీనివాస్,ఎలక్షన్ సెక్షన్ సూపరింటెండెంట్ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

రాష్ట్ర భవిష్యత్తు కోసం తెలుగు దేశాన్ని గెలిపించుకుందాం: వేమిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో– నెల్లూరు : టిడిపి, జనసేన, బిజెపినాయకులు,కార్యకర్తలు సమష్టిగా కృషిచేసి ఉమ్మడి అభ్యర్థులను గెలిపించాలని నెల్లూరు ఉమ్మడిఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఉదయగిరి మండల కేంద్రంలోని కళ్యాణ మండపం నందు సీతారామపురం, ఉదయగిరి మండలాల ముఖ్య నాయకులు, కార్యకర్తలు, జన సైనికులు బిజెపి నాయకులతో సమీక్ష సమావేశం కార్యక్రమాన్ని ఉదయగిరి మండల కన్వీనర్బయన్న సీతారాంపురం మండల కన్వీనర్ ప్రభాకర్ రాజుఆధ్వర్యంలోనిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఎంతోమంది కలయికతో కూడిన పార్టీలలో విభేదాలు సహజమని వాటిని పక్కన పెట్టిపార్టీ విజయానికి కష్టపడాలన్నారు. పార్టీలు వేరు వ్యక్తిగతం వేరు అని, వ్యక్తిగతాన్ని పార్టీకి ఆపాదించొద్దన్నారు. చిన్నచిన్న విభేదాలను పరిష్కరించుకునేందుకు ప్రతి మండలంలో ఐదు మంది సభ్యులతో కూడిన కమిటీని ఏర్పాటు చేసుకొని వారి ద్వారా సమస్యలను పరిష్కరించాలని సూచించారు. అవసరమైతే మేం కూడా రంగంలోకి దిగుతామన్నారు. తిరిగి వైసిపి అధికారంలోనికి వస్తే ప్రతి ఒక్కరం బాధ పడాల్సి వస్తుందన్నారు. కనుక కలిసికట్టుగా పనిచేసి తెలుగు దేశాన్ని గెలిపించి నారా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి చేసుకోవాలన్నారు. నెల్లూరు ఉమ్మడి ఎంపీగా నన్ను, ఉదయగిరి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ ని సైకిల్ గుర్తుపై అమూల్యమైన ఓటు వేయడంతో పాటు క్షేత్రస్థాయిలో పనిచేసివారిచేత కూడా సైకిల్ గుర్తుపై ఓటువేయించి గెలిపించాలని ప్రార్థించారు. కాకర్ల సురేష్ మాట్లాడుతూ ఉదయగిరి కోటపై తెలుగుదేశం జెండా ఎగరడం ఖాయమని, ఇందులో ఎలాంటి సందేహం వద్దని పేర్కొన్నారు. మీ కష్టం వల్లనే మేము ఇక్కడ ఉన్నామని, మీరు లేకపోతే మేము లేమన్నారు. చిన్నచిన్న విభేదాలను పక్కనపెట్టి పార్టీ విజయానికి కష్టపడాలన్నారు. క్షేత్రస్థాయి నుండి పార్టీని బలోపేతం చేసే దానికి కావాల్సిన వనరులు పార్టీ ప్రధాన కార్యాలయంలో ఉన్నాయని అవసరమైన వారు వచ్చి తీసుకువెళ్లారన్నారు.బూత్ కన్వీనర్ లో కష్టపడిపని చేయాలన్నారు. నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించాలన్నారు. తెలుగుదేశం కార్యకర్తకి ఎలాంటి కష్టం వచ్చినా నేను అండగా ఉంటాను అన్నారు. కచ్చితంగా అత్యధిక మెజార్టీతో గెలవాలని గెలిస్తేనే మెట్ట ప్రాంతం మైన ఉదయగిరి రాష్ట్రం బాగుపడుతుందన్నారు. అందుకోసం ప్రతిఒక్కరు ఒక సైనికుడిలా పనిచేయాలని పిలుపు నిచ్చారు.అనంతరం ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ నమ్మిన వారిని నట్టేట ముంచే నమ్మకద్రోహి వైయస్ జగన్ అని, అటువంటి వారు అధికారంలోకి వస్తే రాష్ట్రం అధోగతి పాలవుతుందని అన్నారు. గత ఐదు సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్ అప్పుల పాలు అయిందన్నారు. ఒక్కసారి అవకాశం ఇవ్వండి అంటే ఓట్లు వేసిన వారికి సున్నం పూశారని తెలిపారు. మద్యం మైనింగ్ ఇసుక దోపిడీలతో దోచుకోవడం దాచుకోవడం తప్ప చేసింది ఏమీ లేదు అన్నారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని కాకర్ల సురేష్ నీగెలిపించాలని ప్రార్థించారు.మాజీ ఎమ్మెల్యే

2

చంద్రబాబు సీఎం అయ్యే ప్రసక్తే లేదు :కాకాని

విశాలాంధ్ర–మనుబోలు: చంద్రబాబు సోమిరెడ్డిలు అబద్దాలకోరలని వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి విమర్శించారు. బుధవారం మనుబోలు మండలం వెంకన్నపాలెం గ్రామంలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామ వైకాపా యువ నేత వల్లూరు హర్షవర్ధన్ రెడ్డి, ఆడపాల శివకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో బాణాసంచా మేళతాళాలు పూలమాల శాలువాతో సత్కరించి కాకానికు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014లో టీడీపీ జనసేన బిజెపి కలసి పోటీ చేసి అధికారంలోకి వచ్చి 600హామీలు ఇచ్చి 6హామీలు కూడా నెరవేర్చాలేదని విమర్శించారు. చంద్రబాబు మాయ మోసపుమాటలు ప్రజలు నమ్మవద్దన్నారు. జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలు నెరవేర్చారని తెలిపారు. కరోనా కష్టకాలంలో తాను రైతన్నకానుక అందిస్తే సోమిరెడ్డి హైదరాబాద్ బెంగుళూరులో దాకున్నారని విమర్శించారు. అభివృద్ధి సంక్షేమం అందించిన జగన్మోహన్ రెడ్డికి పట్టం కట్టాలని కోరారు. చంద్రబాబు సోమిరెడ్డి మోసపూరిత మాటలను నమ్మవద్దన్నారు. వెంకన్న పాలెంలో కోట్ల రూపాయల అభివృద్ధి చేశామన్నారు. ఫ్యాన్ గుర్తు కు ఓట్లు వేసి గత లిపించాలపి కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ వజ్రమ్మ, కన్వీనర్ హరి గోపాల్ రెడ్డి ఉపసర్పంచ్ కడివేటి చంద్రశేఖర్ రెడ్డి, మనోహర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, ఏడెం మల్లికార్జున్ రెడ్డి, ఉన్నం లక్ష్మీనారాయణ రెడ్డి, దువ్వూరు సుధాకర్ రెడ్డి వైఎస్ఆర్ జిల్లా సేవాదళ్ సెక్రెటరీ గుంజి రమేష్, తులసీరామ్ యాదవ్, ఆదినారాయణ ,శశి రెడ్డి ,మస్తానయ్య, వెంకటేష్, బద్వేల్ కిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

క్రోధినామ సంవత్సర పంచాంగం ఆవిష్కరణ

విశాలాంధ్ర బ్యూరో–నెల్లూరు : క్రోధి నామ సంవత్సర కాలసూచిక చైత్రమాసం శుద్ధ పాడ్యమి నుండి ఫాల్గుణ మాస అమావాస్య వరకు తెలుగు సంవత్సర కాలసూచిక ఆవిష్కరణ నెల్లూరు వాస్తవ్యులు ప్రముఖ జ్యోతి శాస్త్ర పండితులు బ్రహ్మశ్రీ స్వయంపాకుల శ్రీనివాసులు ఆదిశంకర ధ్యాన

2లో

సమిష్టి కృషితో టిడిపిని గెలిపించండి

అసెంబ్లీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్

విశాలాంధ్ర– ఉదయగిరి: సమిష్టి కృషితో తెలుగుదేశం పార్టీని గెలిపిం చాలని నెల్లూరు ఉమ్మడి పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి నాయకు లకు కార్యకర్తలకు పిలుపు నిచ్చారు బుధవారం స్థానిక పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్ లో సీతారాంపురం, ఉదయగిరి మండలాల ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు జనసైనికులు బిజెపి నాయకులతో సమీక్ష సమావేశం పరిచయకార్యక్రమాన్ని ఉదయగిరి మండల కన్వీనర్ బయన్న సీతారాంపురం మండల కన్వీనర్ ప్రభాకర్ రాజుల అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది ముఖ్య అతిథిగా హాజరైన వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఎంతోమంది కలయికతో కూడిన పార్టీలలో విభేదాలు సహజమని వాటిని పక్కన పెట్టి పార్టీ విజయానికి కష్టపడాలన్నారు. కలిసికట్టుగా పనిచేసి తెలుగు దేశాన్ని గెలిపించి నారా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి చేసుకోవాలన్నారు. నెల్లూరు ఉమ్మడి ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి నైన నన్ను ఉదయగిరి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ గారి సైకిల్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేయడంతో పాటు క్షేత్రస్థాయిలో పనిచేసి వారి చేత కూడా సైకిల్ గుర్తుపై ఓటు వేయించి గెలిపించాలని పిలుపునిచ్చారు అనంతరం అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి కాకర్ల సురేష్ మాట్లాడుతూ ఉదయగిరి కోటపై తెలుగుదేశం జెండా ఎగరడం ఖాయమని ఇందులో ఎలాంటి సందేహం వద్దని ఉదయగిరి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ పేర్కొన్నారు. అందుకోసం ప్రతి ఒక్కరు ఒక సైనికుడిలా పనిచేయాలని పిలుపునిచ్చారు. స్థానిక శాసనసభ్యులు మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి మాజీ శాసనసభ్యులు కంభం విజయరామిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతుందని ప్రజలు తమ ఓటు హక్కుతో ఆ పాలనకు స్వస్తిపరకాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు మాజీ ఏఎంసీ చైర్మన్ మన్నేటి వెంకటరెడ్డి మాజీ ఎంపీపీ చేజర్ల సుబ్బారెడ్డి రాష్ట్ర మైనార్టీ ఉపాధ్యక్షులు షేక్ రియాజ్ సీతారాంపురం సర్పంచ్ భాగ్యమ్మ జనసేన రాష్ట్ర కమిటీ నెంబర్ భోగినేని కాశీ రావు కార్యదర్శి ఆలూరు రవీంద్ర ఉదయగిరి మండల అధ్యక్షులు కొల్లూరు సురేందర్ రెడ్డి ఉదయ్ నాయకులు కుర్ర కృష్ణ యాదవ్ సీతారాంపురం అధ్యక్షులు తాటిచెట్టి శ్రీనివాసులు ఉదయగిరి మండల నాయకులు పసుపులేటి తిరుపతయ్య బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ కదిరి రంగారావు జనసేన జోన్ ఇంచార్జ్ కే వెంకటేశ్వర్లు మూడు మండలాల తెలుగుదేశం జనసేన బిజెపి కన్వీనర్ల నాయకులు, కార్యకర్తలు క్లస్టర్ ఇన్చార్జిలు యూనిట్ ఇన్చార్జిలో బూత్ కన్వీనర్ లో అభిమానులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

రాష్ట్ర భవిష్యత్తు కోసం తెలుగు దేశాన్ని గెలిపించుకుందాం: వేమిరెడ్డి

(మొదటి –పేజీ తరువాయి) మాట్లాడుతూ అత్యంత చైతన్యం కలిగిన ఉదయగిరి నియోజకవర్గంలో 2024 మే 13న జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అత్యంత మెజారిటీతో గెలవబోతుందని మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి తెలిపారు. మెట్ట ప్రాంతమైన ఉదయగిరి నియోజకవర్గంలో ముస్లిం మైనారిటీ చెందిన వారిని ఎమ్మెల్యే చేశారన్నారు. అదేవిధంగా బెజవాడ గోపాల్ రెడ్డిని ఓడించారన్నారు బీసీ వర్గానికి చెందిన పొన్నుబోయిన చెంచురామయ్యనిగెలిపించారన్నారు. ఆతర్వాత బిజెపి అభ్యర్థిగా వెంకయ్య నాయుడుని ఆతర్వాత ఇండిపెండెంట్ అభ్యర్థి కంభం విజయరామిరెడ్డి అయిన నన్ను గెలిపించారన్నారు. కూటికి పేదవారైనా గుణానికి కాదని కుల మతాలకు, రాజకీయాలకు, అతీతంగా ఈ ప్రాంత ప్రజల తీర్పు ఉంటుందన్నారు. నాలుగు పర్యాయాలు పోటీ చేసి రెండుసార్లు గెలిచిన అనుభవం, ప్రజల నాడితో చెబుతున్నానని, వచ్చేది టిడిపి ప్రభుత్వం, గెలిచేది కాకర్ల సురేష్ అన్నారు. గతంలో ఇద్దరు ఒకటైతే గెలిచేవారమని, ఇప్పుడు నలుగురం అయ్యామని అత్యధిక మెజార్టీ సాధించాలన్నారు. అందుచేత అత్యుత్సాహానికి పోకుండా కష్టపడి పనిచేసి తెలుగుదేశం పార్టీని విజయ పదంలో నడిపించాలని కోరారు. మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ చంచల బాబు యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్ బాగుండాలన్న, పరిశ్రమలు రావాలన్న యువతకు ఉద్యోగాలు కావాలన్నా రాష్ట్రంలో తెలుగుదేశం అధికారంలోకి రావాలని, మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు వల్లే ఇవన్నీ సాధ్యమని మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ చంచల్ బాబు యాదవ్ పేర్కొన్నారు. రాష్ట్రంలో రోడ్లుదారుణంగా తయారయ్యాయి అన్నారు. పది రూపాయలు ఇచ్చి?100తీసుకుంటున్నజగన్మోహన్ రెడ్డినివచ్చేఎన్నికల్లోఇంటికిపంపించాలన్నారు. కనుక తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కలిసికట్టుగా పనిచేసి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని కాకర్ల సురేష్ ని గెలిపించాలని కోరారు. మెట్ట ప్రాంతం అభివృద్ధి చెందాలంటే వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కాకర్ల సురేష్ గెలవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతకుమారి జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర రెడ్డి మాజీ ఏఎంసీ చైర్మన్ మన్నేటి వెంకటరెడ్డి మాజీ ఎంపీపీ చేజర్ల సుబ్బారెడ్డి మాజీ సర్పంచ్ రియాజ్ సీతారాంపురం సర్పంచ్ భాగ్యమ్మ జనసేన రాష్ట్ర కమిటీ నెంబర్ భోగినేని కాశీ రావు కార్యదర్శి ఆలూరు రవీంద్ర ఉదయగిరి మండల అధ్యక్షులు కొల్లూరు సురేందర్ రెడ్డి ఉదయ్ నాయకులు కుర్ర కృష్ణ యాదవ్ సీతారాంపురం అధ్యక్షులు తాటిచెట్టి శ్రీనివాసులు ఉదయగిరి మండల నాయకులు పసుపులేటి తిరుపతయ్య బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ కదిరి రంగారావు జనసేన జోన్ ఇంచార్జ్ కే వెంకటేశ్వర్లు మూడు మండలాల తెలుగుదేశం జనసేన బిజెపి కన్వీనర్ల నాయకులు, కార్యకర్తలు క్లస్టర్ ఇన్చార్జిలు యూనిట్ ఇన్చార్జిలో బూత్ కన్వీనర్ లో అభిమానులుతదితరులు పాల్గొన్నారు.

బోడిగాడితోటను అభివృద్ధి చేసింది నారాయణే: రమాదేవి

విశాలాంధ్ర బ్యూరో–నెల్లూరు : ఎంతో అధ్వానంగా ఉన్న బోడిగాడితోటను ఎంతో అద్భుతంగా తీర్చిదిద్దిన ఘనత పొంగూరు నారాయణకే దక్కుతుందని మాజీ మంత్రి, నెల్లూరుసిటీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ సతీమణి రమాదేవి తెలిపారు. బాబు షూరిటీ – భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగాఆమె నెల్లూరు నగరం5వ డివిజన్ అహ్మద నగర్ బోడిగాడి తోట, 52వ డివిజన్ యాదవ వీధి రంగనాయకులపేట 16వడివిజన్ ,రాంజి నగర్..4వ వీధి, చిల్డ్రన్స్ పార్క్ తదితర ప్రాంతాల్లో స్థానిక టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. డివిజన్ లోని ప్రతీ ఇంటికెళ్లి.టీడీపీ సూపర్ సిక్సర్లపత్రాలు పంపిణీచేస్తూ రాబోయే ఎన్నికల్లో టీడీపీకి ఓట్లు వేసి. నారాయణని భారీ మెజారిటీతో గెలిపించాలని ఆమెప్రజల్ని అభ్యర్థించారు. అనంతరం రమాదేవి మీడియాతో మాట్లాడారు. ఈ డివిజన్లో చాలా మంది నిరుపేదలు జీవిస్తున్నారని తెలిపారు. నారాయణరాక ముందు మా ప్రాంతం ఎంతో అధ్వానంగా ఉండేదని.సార్ వచ్చిన తరువాతే డివిజన్ ఎంతో అభివృద్ధి చెందిందని ప్రజలే నాకు గుర్తు చేస్తుండడం ఆనందంగా ఉందన్నారు. అదే విధంగా ఈ డివిజన్లో రోడ్లుతోపాటు...స్మశాన వాటికని ఎంతో అద్భుతంగా తీర్చిదిద్దారన్నారు. చేసిన అభివృద్ధి అంతా మాకు తెలుసనిమేము ఎలా మరిచిపోతాం అమ్మ ఖచ్చితంగా నారాయణనే మేమంతా గెలిపించుకొని తీరుతామని చెబుతుండడం సంతోషంగా ఉందన్నారు. నారాయణ అధికారంలోకి రాగానే ప్రతీ పేదవాడి సొంతింటి కలను ఖచ్చితంగా నెరవేరుస్తారని స్థానిక ప్రజలకి రమాదేవి హామీ ఇచ్చారు. ప్రజలందరూ రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుకి ఓటేసిఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని, ఎమ్మెల్యేగా నారాయణ్ణి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన ఇంటూరి రాజేష్

విశాలాంధ్ర–కందుకూరు రూరల్: మండలంలోని నరిశెట్టి వారి పాలెం గ్రామానికి చెందిన కామని వెంకటరావు – శ్రీమతి ధనలక్ష్మి దంపతుల కుమార్తె క్రాంతికి హైదరాబాద్ వాస్తవ్యులు బొజ్జ పర్వత్ శ్రీమతి శోభారాణి దంపతుల కుమారుడు శ్రావణ్ కుమార్ తో బుధవారం ఆలావారి కళ్యాణ మండపంలో వివాహం జరిగింది. నెల్లూరు పార్లమెంటు టిడిపి ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట టిడిపి నాయకులు రైతు సంఘం అధ్యక్షులు నాదెళ్ల వెంకట సుబ్బారావు తదితరులు ఉన్నారు

క్రోధినామ సంవత్సర పంచాంగం ఆవిష్కరణ

(మొదటి –పేజీ తరువాయి) నందు బుధవారం ఆవిష్కరించారు. చక్రాల ట్రస్ట్ ప్రచురించినఈ కాలసూచిక లో ప్రకటనలు ఇచ్చి ఆర్థిక సహాయం అందించి నవ దాన్య శేఖరులను సత్కరించారు ప్రముఖ వాయిలీన వాయిద్య కారులు పాలేటి గోవర్ధన కుమార శర్మ వయోలిన్ వాద్య కచేరి కావించినారు వారిని మేనేజింగ్ ట్రస్టీ శ్రీ చక్రాల ఆనందకుమార్ సత్కరించిరి కార్యాక్రమమునకు విచ్చేసిన ట్రస్ట్ ధర్మకర్తలకు ధ్యాన మందిరం కమిటీ సభ్యులకుఅతిథులకుఆహ్వానితులకు క్రోధినామ సంవత్సర కాల సూచికల నూతన సంవత్సర పంచాంగములు పంపిణీ చేశారు. మేనేజర్ చక్రాల వెంకట లక్ష్మీనరసింహం భీమవరం మండలం పూలసానిపల్లి గ్రామం వాస్తవ్యులు బ్రహ్మశ్రీ కాశీభట్ల వెంకట కృష్ణ ప్రసాద్ పార్వతీశం పంచాంగ కర్తలచే ఈ పంచాంగము కాలసూచికగుణించ బడింది అని తెలిపారు. కార్యక్రమంలో పొంగూరు వేంకట శ్రీధర్ శర్మఅన్నవరం సత్యనారాయణ పి లీలామోహన్ తంగిరాల శ్రీకాంత్ శర్మ మల్లవరపు లక్ష్మీ నరసింహ రావు మైపాడురాజా రామాయణం మణిశంకర్ శర్మ తలుపూరు శ్రీనివాస రావు మువ్వ ప్రసాద్ శర్మ తదితరులు పాల్గొన్నారు ఏప్రిల్ ఏడవ తేదీ ఫాల్గుణ బహుళ చతుర్దశి ఆదివారం నాడు మహాశివరాత్రి మాస శివరాత్రి సందర్భంగా ఉదయం 8 గంటల నుండి మహాన్యాస మహాన్యాస పూర్వక ఏకాదశ పూర్ణ వారాభిషేక శంకరాచార్య అర్చనాదులు ఉన్నవని అందరూతప్పక విచ్చేసి పరమేశ్వరుని ర్థప్రసాదములు స్వీకరించి స్వామివారి సంపూం ౯కృపాకటాక్షములు పొందవలసినదిగా స్వామిసమయానందనాథ ఆహ్వానించినారు

పెంచలకోన క్షేత్రంలో ఉగాదికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర– రాపూరు : రాపూరు మండలం లోని ప్రముఖ పుణ్యక్షేత్ర మైన పెంచలకోన క్షేత్రంలో ఈనెల 9 వ తేదీ ఉగాది పండుగ సందర్భంగా స్వామివార్లకు, అమ్మవార్ల కు,క్షేత్రపాలకు దుఆంజనేయస్వామి ప్రత్యేక పూజలు జరగనున్నాయి. ఉదయం శ్రీవార్లకు పట్టువస్త్రాలు సమర్పణ, అభిషేకం, పూలంగిసేవ, 8–30 గంట లకు బంగారు గరుడసేవ, 10–30 గంటలకు పంచాంగ శ్రవణం, 11 శ్రీ వారి కళ్యాణం, అదేవిధంగా సా యంత్రం గోనుపల్లి గ్రామంలో ఉగాది ఉత్సవం తదితర కార్యక్రమాలు అ త్యంత వైభవంగా జరగనున్నాయని ఆలయ అసిస్టెంట్ కమీషనర్ మరియు కార్యనిర్వ హక కార్యదర్శి కె వి సాగర్‌బాబు తెలియజేసారు.

సచివాలయంలో పింఛన్‌ల పంపిణీ

విశాలాంధ్ర – నెల్లూరు : మర్రి పాడు మండల కేంద్రం లోని స్థానిక సచివాలయం నందు వృద్ధులకు మహిళలకు బుధవారం పింఛన్‌ను పంపిణీ చేశారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు వాలంటీర్లు పింఛన్లు ఇంటింటికి వెళ్లి పంపిణీ చేయకూడదని ఆదేశించడంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం సచివాలయం నందు వృద్ధులకు, మహిళలకు, వితంతువులకు పింఛన్లను సచివాలయ సిబ్బంది పంపిణీ చేశారు. నడవలేని వృద్ధులకు, మహిళలకు సచివాలయం సిబ్బంది ఇంటికి వెళ్లి పింఛన్లను పంపిణీ చేయాలని అధికారులు ఆదేశాలు జారీ చేశారు.

నూతన వధువును ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర –గుడ్లూరు : మండలంలోని పూరేటిపల్లి గ్రామానికి చెందిన ఉమ్మనేని సుబ్బారావు – ఇందిరమ్మ దంపతుల కనిష్ట పుత్రిక, వెంకట సింధుజ వివాహం సందర్భంగా బుధవారం ఉదయం పూరేటిపల్లి గ్రామంలోని సుబ్బారావు ఇంటి వద్ద నలుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే దివి శివరామ్, నెల్లూరు పార్లమెంటు టిడిపి ఉపాధ్యక్షులు యువ నాయకులు ఇంటూరి రాజేష్ హాజరై నూతన వధువును ఆశీర్వదించారు.

ముస్లిం సోదరుల ఆత్మీయ సమావేశం

విశాలాంధ్ర– కొండాపురం: మండలం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు మామిళ్ళ పల్లి ఓంకార్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులతో సమావేశం. ఇఫ్తార్ విందు కోసం చర్చలు. టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ముస్లిం సోదరుల అభివృద్ధి కోసం కృషి చేశారని తెలిపారు. మసీదుల అభివృద్ధికి నిధులు కేటాయించారని తెలియజేశారు. వచ్చే ఎన్నికల్లో తెదేపాను గెలిపించుకు ముఖ్య మంత్రిగా నారా చంద్రబాబు నాయుడు, ఎంపి అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ని , ఉదయగిరి లో కాకర్ల సురేష్ ను ఎమ్మెల్యే గా గెలిపించుకోవాలని కోరారు. జగన్ మోహన్ రెడ్డి అరాచక పాలనకు చరమగీతం పాడాలని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు జిల్లా అధికార ప్రతినిధి యారవ కృష్ణయ్య, మండల పరిశీలకులు సుబ్బారావు, క్లస్టర్ ఇన్చార్జి వెంకటాద్రి నాయుడు, మైనార్టీ మండల అధ్యక్షులు ఖాసిం, పోలినేని రమేష్ , దామ మహేష్, పాలినేని చంద్రబాబు, రామోహన్, అల్లిక మధు, మండలంలోని అన్ని గ్రామాల ముస్లిం నాయకులు పాల్గొన్నారు.

ఆదాలతోనే రూరల్ అభివృద్ధి సాధ్యం : ఆదాల హిమబిందు

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : నెల్లూరు నియోజకవర్గంలో వైఎస్ఆర్సిపి ఇన్చార్జిగా బాధ్యతలు తీసుకున్న తక్కువ సమయంలో రూ.150 కోట్లకు పైబడి అభివృద్ధి పనులు పూర్తిచేసి ప్రజా అభిమానం పొందిన తన తండ్రి రూరల్ వైస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి విజయానికి దోహదపడతాయని ఆదాల హిమబిందు అభిప్రాయపడ్డారు. ఈ మేరకు బుధవారం రూరల్ నియోజకవర్గంలోని 34వ మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్లో రూరల్ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డికి మద్దత్తుగా కార్పొరేటర్ షేక్ ఫామీద, డివిజన్ ఇంచార్జ్ షేక్ రియాజ్ తదితరుల ఆధ్వర్యంలో నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డిది శా నిర్దేశంలో నిర్వహించిన ఇంటింటా ఎన్నికల ప్రచా కార్యక్రమంలో ఆదాల హిమబిందు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డివిజన్లోని ప్రగతి నగర్లో గడపగడప ఎన్నికల ప్రచారాన్ని ప్రచార కార్యక్రమంలో భాగంగా డివిజన్లోని అన్ని వర్గాల ప్రజలను కలుసుకొని ఎన్నికల్లో నెల్లూరు రూరల్ నియోజకవర్గంఅభివృద్ధినిమాత్రమే ఆకాంక్షించే తనతండ్రి రూరల్ అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డిని గెలిపించాలని, అదే విధంగా నెల్లూరు పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న విజయసాయిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఏ ఇంటికి వెళ్లినా కూడా తక్కువ కాలంలో నాన్న చేసిన అభివృద్ధి పనులు గుర్చి చెబుతుంటే చాలాసంతోషంగా ఉందని, నాన్నపైన ప్రజలుచూపిస్తున్న ప్రేమ,ఆదరణలు చూసి వింటుంటే చాలా గర్వంగాఉ ందని ఆదాల హిమబిందు వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో నగర వైసీపీ మహిళా అధ్యక్షురాలు కాకుటూరు లక్ష్మీసునంద ఏపీ స్టేట్ ఎంఎస్ఎమ్ఈ డైరెక్టర్ పాశం శ్రీనివాస్, నగర పార్టీ ఉపాధ్యక్షులు వేలూరు శ్రీధర్ రెడ్డి, పాల్గొన్నారు.

సొంతూరులో బుర్రా ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర-వలేటివారిపాలెం : బుధవారం అమ్మమ్మ సొంత గ్రామం అయిన కంచర గుంటలో ఆత్మీయులను అభిమానులను కలుసుకొని బుర్రా మధుసూదన్ యాదవ్ చిన్ననాటి మధుర స్మృతులను జ్ఞాపకం చేసుకున్నారు. గ్రామంలోని పెద్దలను చిన్నలను పేరుపేరునా పలకరిస్తూ వరుసలు కలుపుతూ అందరితో కలవిడిగా కలిసి పోయారు. జగనన్న వల్లనే మరలా మన గ్రామానికి రావడం సంతోషకరంగా ఉందని ఈ సందర్భంగా కలిసిన వారి తోటి సరదాగా మాట్లాడుతూ అన్నారు. ముందుగా గ్రామస్తులు మధుసూదన్ యాదవ్ దంపతులకు ఘన స్వాగతం పలుకుతూ గజమాలను వేశారు. మధుసూదన్ యాదవ్ దంపతులు గ్రామంలో తెలిసిన ప్రతి ఇంటికి వెళ్లి ప్రేమగా పలకరించి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో వచ్చిన మార్పులను అడిగి మరీ తెలుసుకున్నారు. గ్రామంలో నూతనంగా నిర్మించిన బొడ్డు రాయిని, రామాలయంను దర్శించుకున్నారు. పార్టీలకతీతంగా గ్రామస్తులందరూ ఐక్యంగా అభిమానంతో పాల్గొన్నారు.

ఇంటింటా ఇంటూరి సౌజన్య ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ :కందుకూరు పట్టణంలోని ఎల్ఐసి ఎదురు ఆఫీస్ ప్రాంతంలో, పట్టణ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో.కందుకూరు నియోజకవర్గ టిడిపి-బిజెపి-జనసేన ఉమ్మడి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు సతీమణి ఇంటూరి సౌజన్య ఇంటింటి ప్రచారం చేశారు. అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావుని మరియు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్ర మంలో వార్డు అధ్యక్షుడు అత్తంటి శివకృష్ణ, పట్టణ ప్రధాన కార్య దర్శి ముచ్చు శ్రీను, పట్టణ మహిళా కమిటీ అధ్యక్ష ప్రధాన కార్యద ర్శులు ముచ్చు లక్ష్మీరాజ్యం, కల్లూరి శైలజ, వార్డు నాయకులు నల్లబోతుల మురళి, జమ్ము చైతన్య లక్ష్మీనారాయణ, ఎలికా మహేష్, అత్తింటి శ్రీలక్ష్మి మరియు పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు సవిడిబోయిన వెంకటకృష్ణ, వార్డు అధ్యక్షులు గుమ్మా శివ, మచ్చా మనోహర్, ముప్పవరపు వేణు, రమణయ్య, మహిళా నేతలు త్రివేణి, జ్యోతి, మణిదీపిక, రమణమ్మ, విజయలక్ష్మి, అనసూయమ్మ, మయూరి, రసూల్ బి, రాధ, లక్ష్మి, ఎస్తేరమ్మ, అశ్విని శ్రావణి పలువురు నాయకులు పాల్గొన్నారు.

పింఛన్లు పంపిణీ

విశాలాంధ్ర-ముత్తుకూరు: ప్రభుత్వ కార్యాలయాల్లో సచివాలయ సిబ్బంది బుధవారం పింఛన్లు పంపిణీ చేశారు. అయితే బ్యాంకుల నుండి నగదు డ్రా చేయడం ఆలస్యం కావడంతో మధ్యాహ్నం నుండి పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. మండల్ లోని 16 సచివాలయాల పరిధిలో ఉన్న 158 మంది సచివాల ఉద్యోగులు పింఛన్ల పంపిణీలో పాల్గొన్నారు

ఫ్యాన్‌కి ఓటేసి మోసపోయాం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : నెల్లూరు నగరం 10 వ డివిజన్‌లోని ఉస్మాన్ సాహెబ్‌పేట, నాగులపుట్టవీధి, అంబేద్కర్ విగ్రహం రోడ్డు తదితర ప్రాంతాల్లో బాబు షూరిటీ - భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ కుమార్తె షరణి పాల్గొన్నారు. ముందుగా ఆమెకి తెలుగు తమ్ముళ్లుస్థానిక ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా షరణి డివిజన్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూరానున్న ఎన్నికల్లో ప్రజలందరూ సైకిల్ గుర్తుకి ఓటేసిఎంపీగా వేమిరెడ్డిని, ఎమ్మెల్యేగా నాన్నకి అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆమె ప్రజల్ని అభ్యర్థించారు. అనంతరం షరణి మీడియాతో మాట్లాడారు. గత నాలుగేళ్లుగా ఫ్యాన్ గుర్తుకి ఓటేసిమోసపోయాం. అనేక కష్టాలు పడుతున్నామని...ఈ సారి మోసపోయేమని... ఖచ్చితంగా సైకిల్ గుర్తుకే ఓటేసి. నారాయణని గెలిపించుకొని తీరుతామని ప్రజలు చెబుతుండడం చాలా సంతోషంగా ఉందన్నారు. అలాగే బారా షహీద్ దర్గా, స్వర్ణాల చెరువు, నెక్లెస్ రోడ్డు, అన్న క్యాంటీన్ ఇలా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను నారాయణ చేశారన్నారు. 2019లో ఎలక్షన్ కోడ్ రావడంతో అవన్నీ చివరిలో ఆగిపోయాయన్నారు. కానీ తరువాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం వాటన్నింటిని అక్కడే వదిలేసిందన్నారు. ఇవన్నీ జరగాలంటే మళ్లీ నారాయణ వస్తేనే పూర్తవుతాయని ప్రజలందరూ చెప్పారు. సంతోషంగా ఉండాలంటే.ఖచ్చితంగా నారాయణ అధికారంలోకి రావాలన్నారు. సైకిల్ గుర్తుకి ఓటేసి. ఎంపీగా వేమిరెడ్డిని, ఎమ్మెల్యేగా మా నాన్నని అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆమె కోరారు.

మధుర నగర్ వాసులు టిడిపిలో చేరిక

విశాలాంధ్ర-ముత్తుకూరు: కృష్ణపట్నం పోర్ట్ పురావస్ కేంద్రం మైన మధుర నగర్ కు చెందిన మత్స్యకారులు వైసిపి పార్టీని టిడిపిలో చేరినట్లు నియోజకవర్గ మత్స్యకారుల టిడిపి సంక్షేమ సంఘం అధ్యక్షులు అక్కయ్య గారి ఏడుకొండలు బుధవారం తెలిపారు. వైసిపి పార్టీలో గత ఐదేళ్లుగా పనిచేస్తున్న మత్స్యకారులు టిడిపి ప్రభుత్వం మేనిఫెస్టోను చూసి సోమిరెడ్డి సమక్షంలో ఆయనకు మద్దతుగా పార్టీ కండువాలు కప్పుకున్నారని ఆయన తెలిపారు. అలాగే టిడిపి హయాంలో మత్స్యకారులకు అనేక సంక్షేమ పథకాలను తమ ప్రభుత్వం ప్రవేశపెట్టిందని ప్రస్తుతం ఆ సంక్షేమ పథకాలు మత్స్యకారులకు అమలు కానందుని మనస్థాపనతో మత్స్యకారులు టిడిపిలో చేరుతున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు పల్లం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, కార్యదర్శి మల్లికార్జున యాదవ్, నాయకులు మునిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలతో పాపకన్ను సమావేశం

విశాలాంధ్ర -రాపూరు : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేపట్టిన బస్సు యాత్ర గురువారం తిరుపతి జిల్లా లోని నాయుడు పేటలో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయడానికి వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు తరలి వెళ్ళాలని అన్నారు. బుధవారం రాపూరు లోని మద్దుల మడుగులో వున్న వైఎస్ఆ ర్ సిపి కార్యాలయంలో పాపకన్ను మధు సూదన్ రెడ్డి పర్యవేక్షణలో మండల వైఎస్ఆర్ సిపి అధ్యక్షులు పాపకన్ను దయాకర్ రెడ్డి,మండల జెసిఎస్ ఇంచార్జీ దందొలు నారాయణరెడ్డి, అద్వర్యాన, నెల్లూరు రవీంద్రారెడ్డి, మండల ప్రముఖులు రాపూరు స్థానికులు వైఎస్ఆర్ సిపి రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి బత్తిన పట్టాభి రామిరెడ్డి పాల్గొన్నారు. ఈ సమావేశంలో మండల నాయ కులు మాదాల పిచ్చిరెడ్డి,కలపాటి మధుసూదన్ రెడ్డి, బండి రత్నాకర్ రెడ్డి, విశ్వనాధరెడ్డి, చెర్లోపల్లి ప్రభాక ర్ రెడ్డి,ఏటూరు మోరళీ రెడ్డి,ఎలు గోను శ్రీధర్ రెడ్డి,వలస రమేష్ రెడ్డి,మాజీ సర్పంచ్ పిట్టబో యిన వేంకట సుబ్బయ్య, ఎంపిటిసి లు,సర్పంచ్ లు,సచివాలయం కన్వీ నర్లు,బూత్ కమిటిసభ్యులు కార్య కర్తలు, వైఎస్ఆర్ సిపి అభిమాను లు పాల్గొన్నారు.

ఎస్‌జివి కండ్రిగ ఎన్నికల ప్రచారంలో పసుపులేటి

విశాలాంధ్ర-బిట్రగుంట : గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, ఇప్పటికే పదేళ్లుగా గ్రామాల్లో నిస్వార్థంగా వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని స్వతంత్ర అభ్యర్థి పసుపులేటి సుధాకర్ బుధవారం యజీవి కండ్రికలో అన్నారు. ఎన్నికల ప్రచారం సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుడులు, బడులనుంచి వీధి దీపాల వరకు గ్రామాల్లో స్వంత నిధులతో మౌళిక వసతులు ఏర్పాటు చేశామన్నారు. ముఖ్యంగా తాగు నీరు, కరోనా సమయంలో ఇంటింటికి నిత్యావసర సరుకులు అందించామన్నారు. పివిఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ తరపున పసుపులేటి సుధాకర్ తమ గ్రామాల్లో పర్యటించి తమకు కావాల్సిన వసతులు ఏర్పాటు చేశారని గ్రామస్తులు అన్నారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ కావలి నియోజకవర్గంలో అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడతామన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పసుపులేటి చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు గ్రామపెద్దలు మహిళలు తదితరులు వున్నారు.

డీలర్ల వద్దనే రేషన్ సరుకులు తీసుకోవాలి

విశాలాంధ్ర – మనుబోలు : ఏప్రిల్ మే జూన్ 3 నెలల రేషన్ సరుకులు డీలర్లను వద్దనే తీసుకోవాలని మండల రెవెన్యూ అధికారులు బుధవారం ప్రకటించారు. మనుబోలు ఇద్దరు ఎండియు ఆపరేటర్లు అదేవిధంగా జట్ల కొండూరు గోవిందరాజుపురం గ్రామాల్లో ఇద్దరు ఎండియూ ఆపరేటర్లు రాజీనామా చేయడంతో ఆ ప్రాంతాల్లోని రేషన్ కార్డుదారులు రేషన్ డీలర్ల వద్దనే మూడు నెలల పాటు రేషన్ సరుకులు తీసుకోవాలని కోరారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జరిగిన ఈ మార్పును ప్రజలు గమనించాలని సూచించారు. గతంలో రేషన్ డీలర్ల వద్దనే సరుకులు తీసుకుంటున్న లబ్ధిదారులు ప్రస్తుతం అదే విధంగా సరుకులు తీసుకోవాలన్నారు.

పేదలకు భోజనము బట్టలు పంపిణీ

విశాలాంధ్ర - ఉలవపాడు :మండల కేంద్రమైన ఉలవపాడు కోటిరెడ్డి గుంట ఎస్.టి కాలనీలో బుధవారం టంగుటూరు గ్రామానికి చెందిన షేక్ ఖాసిం తన కుమార్తె సమీర మొదటి వర్ధంతిని పురస్కరిం చుకొని భోజనం, వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు.పేద కుటుంబాల మహిళలకు చీరలు మరియు చిన్న పిల్లలకు డ్రెస్ మెటీరియల్‌ను ఇచ్చి సమీరా జ్ఞాపకాలను స్మరించుకున్నారు. హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ సభ్యుల చేతుల మీదుగా ఈ కార్యక్రమం నిర్వహించారు.

బుర్ర మధుసూదన్ యాదవ్‌ని సత్కరించిన ఇంటూరు భారతి

విశాలాంధ్ర-ఓలేటివారిపాలెం: ఓలేటి వారి పాలెం మండలం బడే వారి పాలెం గ్రామంలో జడ్పీటిసి ఇంటూరి భారతి గృహంలో కందుకూరు నియోజక వర్గం వైఎస్ఆర్సిపి అభ్యర్థిమధుసూదన్ యాదవ్ జడ్పిటిసి ఇంటూరు భారతి ఎంపీపీ పొనుగోటి మౌనిక ఇంటూరు హరిబాబును మర్యాదపూర్వక కలిశారు. జడ్పిటిసి ఇంటూరు భారతి ఎంపీపీ పొనుగోటి మౌనిక ఎమ్మెల్యే అభ్యర్థి మధు సూదను యాదవ్‌ని సత్కరించారు. ఇంటూరి భారతి మాట్లాడుతూ వలేటివారిపాలెం మండలంలో అన్ని గ్రామాలలో విస్తృతంగా పర్యటించి జగనన్న చేసిన మంచిని చెబుతూ నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి విజయసాయి రెడ్డికి కందుకూరు వైసీపీ అభ్యర్థి బుర్ర మధుసూదన్ యాదవ్‌కి ఫ్యాను గుర్తుకు ఓటు వేసి మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల పార్టీ అధ్యక్షుడు పరిటాల వీరాస్వామి, జెసిఎస్ కన్వీనర్ వెంకటేశ్వర్లు, సుండి సర్పంచ్ సతీష్ ,చెన్ని బోయిన ఓబుల, కొండయ్య, సుండి ఎంపిటిసి సవిడు బోయిన యానా ది బాపతు మాలకొండ రెడ్డి కిషోర్ రెడ్డి హరి బ్రహ్మారెడ్డి కట్ట హనుమంతరావు పొట్టేలు అంజయ్ గుత్తా గోపి ఇంటూరి హరిబాబు సర్పంచ్ దేగా వెంకటేశ్వర్లు కందుకూరి వ్యవసా య సలహా మండల సభ్యుల్లు లక్ష్మి బొమ్మ రెడ్డి తిరుపతిరెడ్డి నాగిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి పాల్గొన్నారు

నవోదయకు జెమ్స్ పాఠశాల విద్యార్థి ఎంపిక: కరస్పాండెంట్

విశాలాంధ్ర -రాపూరు : రాపూరులోని జెమ్స్ పాఠశాల లో 5వ తరగతి చ దువుతున్న విద్యార్థి చిలక.లోకేష్ రెడ్డి తండ్రి ప్రసాద్ రెడ్డి 2024-25 నవోదయ ప్రవేశ పరీక్షల్లో ఉత్తమ ర్యాంక్ సాధించి నవోదయ కుఎంపిక కావడం జరిగింది. ఈ శుభ సందర్భంగా జెమ్స్ పాఠశాల కరస్పాండెంట్ మునీంద్రా రెడ్డి విద్యార్థికి అభినందనలు తెలియజేశారు.

పశువుల తరలింపుకై ప్రతిరోజూ స్పెషల్ డ్రైవ్- ఆరోగ్యశాఖాధికారి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలో రోడ్లమీద యధేచ్ఛగా సంచరిస్తూ, వాహనదారులకు అడ్డంకిగా మారిన పశు వులను ప్రతిరోజూ స్పెషల్ డ్రైవ్ నిర్వహించి గోశాలకు తరలించేస్తామని కార్పొరేషన్ ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ తెలియజేసారు. పశువులను గోశాలకుతరలించే స్పెషల్ డ్రైవ్ లో భాగంగా స్థానిక మినీ బైపాస్ రోడ్డు, వనంతోపు, పరిసర ప్రాంతాల్లో సంచరిస్తున్న పశువులను కల్లూరుపల్లి గోశాలకు బుధవారం తరలించారు. ఈ సందర్భంగా డాక్టర్ వెంకటరమణ మాట్లాడుతూ నగర వ్యాప్తంగా ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం కలిగిస్తున్న పశువులపై వాటి యజమానులు బాధ్యత వహించకపోతే కఠిన చర్యలు తప్పవని, ప్రతిరోజూ స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించి వాటిని గోశాలకు తరలించేస్తామని స్పష్టం చేసారు.

రత్నం సార్ లేనిలోటు తీర్చలేనిది: నారాయణ

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : నెల్లూరులోని ధనలక్ష్మీపురంలో రత్నం విద్యా సంస్థల అధినేత స్వర్గీయ కేవీ రత్నం సంస్మరణ సభ జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ పాల్గొన్నారు. ముందుగా ఆయన రత్నం సార్ చిత్ర పటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా విద్యా రంగానికి ఆయన సేవలను స్మరించుకున్నారు. జిల్లాకు కార్పొరేట్ విద్యను పరిచయం చేసిన విద్యా సంస్థల దిగ్గజం కొర్రపాటి వెంకటరత్నం మన మధ్య లేకపోవడం బాధాకరమన్నారు.ఆయన లేనిలోటు తీర్చలేనిదన్నారు. రత్నం ఆత్మకు శాంతి చేకూరాలని. కుటుంబ సభ్యులకి ఆత్మస్థైర్యాన్ని, మరో ధైర్యాన్ని కల్పించాలని భగవంతుడని ప్రార్థించినట్లు నారాయణ తెలిపారు. నారాయణ విద్యా సంస్థల జీఎం వేమిరెడ్డి విజయ భాస్కర్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్లపాకఅనూరాధ, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

పోలీసుల తనిఖీల్లో నగదు స్వాధీనం

విశాలాంధ్ర - ఉలవపాడు : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల నియ మాలు అనుసరించి మండల పరిధిలోని మన్నేటికోట వద్ద జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ వద్ద వాహనాల తనిఖీల్లో 12,23,000/-నగదును గుర్తించి స్వాధీన పరుచుకున్నట్లు ఉలవపాడు ఎస్ఐ ఎ.బాజీ రెడ్డి తెలిపారు. ఒంగోలు నుండి నెల్లూరు పోవు ఆర్టీసీ బస్సు తనిఖీ చేయగా కోలార్ జిల్లా, కర్ణాటక రాష్ట్రానికి చెందిన తిమ్మప్ప వద్ద నగదును సీజ్ చేసినట్లు ఆయన తెలియజేశారు.

ఇంటూరికి ఆర్యవైశ్యుల మద్దతు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: కందుకూరు నియోజకవర్గ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఇంటూరి నాగేశ్వరరావు కు కందుకూరు పట్టణ ఆర్యవైశ్య కుటుంబాలు కొండంత అండగా నిలబడుతున్నాయి. టిడిపికి, నాగేశ్వరావుకు సంపూర్ణ మద్దతు తెలిపేందుకు వ్యాపారులు పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా తరలివచ్చి పసుపు కండువాలు కప్పుకుంటున్నారు. తాతా లక్ష్మీనారాయణ, తాతా సీతారామాంజనేయులు అండ్ బ్రదర్స్, పద్మనాభుని మార్కండేయులు, కందుకూరు క్లాత్ మర్చంట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ తాతామోహన్ రావు అండ్ సన్స్, కందుకూరు మండలం ఆర్యవైశ్య సంఘ కార్యదర్శి కోట నరసింహం, తుమ్మపూడి సుబ్బయ్య, గుర్రం మహేష్, కారంశెట్టి వెంకన్న, బొమ్మిశెట్టి కోటేశ్వరరావు అండ్ బ్రదర్స్, గుర్రం హరిబాబు గుర్రం చిన్న అల్లూరయ్య, కొత్త శ్రీనివాసరావు ఇంకా పలు కుటుంబాలు నాగేశ్వరావు కి మద్దతు ప్రకటించాయి. కార్యక్రమంలో కందుకూరు పట్టణ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, పట్టణ టిడిపి ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.అంతకుముందు గాంధీజీ విగ్రహానికి నాగేశ్వరరావు పూలమాలవేసి నివాళులర్పించారు.

రెవెన్యూలో అలసత్వం-సర్టిఫికెట్ల కోసం యువత పడిగాపులు

విశాలాంధ్ర - ఉలవపాడు : మండల పరిధిలో రెవెన్యూ సిబ్బంది పనితీరుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి పరీక్షలు ముగిసి వివిధ రకాల పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు నిరుద్యోగులకు చుక్కలు చూపిస్తున్నారు. ఎప్పుడు చూసినా రెవెన్యూ కార్యాలయం ఖాళీ కుర్చీలతో దర్శనం ఇవ్వటం ఎవరిని సంప్రదించాలో తెలియక రకరకాల యాతనలకు గురి అవుతున్నారు ముఖ్యంగా యువత మరియు విద్యార్థులు నిరుద్యోగులకు అవసరమైన సర్టిఫికెట్ల కోసం కాళ్లు అరిగేలా తిరిగిన కనీసం స్పందించే వారి కరువయ్యారని ఆవేదన చెందుతున్నారు. మండలానికి చెందిన తాసిల్దార్‌కు కందుకూరులో అదనపు బాధ్యతలు అప్పగించడంతో అతను మండలం వైపు మండల కార్యాలయం వైపు కన్నెత్తి కూడా చూడటం లేదు. ఇక అధికారి కార్యాలయంలో లేకపోతే సిబ్బంది ఎంత మేర పని చేస్తారో అందులో ప్రత్యేకించి ఉలవపాడు రెవెన్యూ కార్యాలయ సిబ్బంది పనితీరుపై ప్రత్యేకించి చెప్పవలసిన అవసరం లేదు. పర్యవసానంగా విద్యార్థులు నిరుద్యోగులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఒక సర్టిఫికెట్ కోసం గతంలో 24 గంటలు లేక 48 గంటల్లో సర్టిఫికెట్ చేతికిందేది. కానీ ఇప్పుడు పదుల రోజులు గడిచిన సర్టిఫికెట్ కోసం ఎదురు చూడవలసిన పరిస్థితి ఏర్పడింది సరే ఎవరినైనా అడుగుదామని కార్యాలయానికి పోతే చెట్ల కింద గుట్టలు గుట్టలుగా కూర్చొని సమయం వృధా చేస్తున్నారే తప్ప వచ్చిన అర్జీదారులకు సమాధానం చెప్పే వారే కరువయ్యారు అని నిరుద్యోగులు లబోదిబో మంటున్నారు. సరే సదరు అధికారికి ఫోన్‌లో సంప్రదిద్దాము అంటే ఎలక్షన్లు పనుల్లో చాలా బిజీగా ఉన్నాము చూస్తాములే.. చేస్తాంలే... మాకు తెలుసులే అంటూ నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని పలువురు విద్యార్థులు ఆరోపిస్తు న్నారు. ఇకనైనా పై అధికారులు స్పందించి రెవెన్యూ కార్యాలయ సిబ్బంది పనితీరును గాడిలో పెట్టక పోతే సాధారణ పరిపాలన వ్యవస్థ దెబ్బతినే అవకాశాలు ఉన్నాయని చర్చించు కుంటున్నారు.

కంటైనర్ టెర్మినల్ మూతపడటంతో ఉపాధి కోల్పోయిన కార్మికులు: సోమిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : మంత్రి కాకాణిగోవర్ధన్ రెడ్డి తెరిచిన అక్రమ టోలుగేటులో వసూళ్ల దందా కారణంగా కృష్ణపట్నం పోర్టునుంచి తమిళనాడుకు తరలిపోయిన కంటైనర్ టెర్మినల్ పోర్టులో కీలకమైన కంటైనర్ టెర్మినల్ మూతపడటంతో 10వేలమంది ఉద్యోగులు, కార్మికులు ఉపాధి కోల్పోయారని అన్నారు. ముత్తుకూరు మండలవాసులతో పాటు తోటపలి ్లగూడూరు, వెంకటాచలం మండలాల యువత ఉన్నారన్నారు. పల్లెల్లో ప్రజాగ్రహం ప్రత్యక్షంగా కనిపిస్తుండటంతో కాకాణి పనైపోయిం దంటూ వైసీపీని నాయకులు కార్యకర్తలు వీడుతు న్నారు. నెల్లూరు వేదాయపాలెంలోని సోమిరెడ్డి కార్యాలయంలో ముత్తుకూరు మండలం సివిఆర్ నగర్ కి చెందిన 33 కుటుంబాలు కాకానిగోవర్ధన్ రెడ్డి వైసీపీపార్టీకి వీడ్కోలు చెప్పి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగింది. వారిలోగొల్లపోతు విష్ణువర్ధన్, చిల్లంగారి వెంకటేశ్వర్లు, వావిళ్ళ విష్ణు, కాటంగారి నరసింహ, మూలగాని హరినాథ్, మస్తాన్, రామకృష్ణ,బాలాజీ,పోలయ్య, వరుణ్, రాజేష్, శ్రీనివాసులు, మణికంఠ, మధు, బాబురావు, రామారావు, వావిళ్ళ శివ15 కుటుంబాలకు చెందిన వైఎస్ ఆర్సిపి కార్యకర్తలున్నారు. పార్టీలో చేరిన వారికి కండువా కప్పి ఆత్మీయ స్వాగతం పలికిన సోమిరెడ్డి.కాకాని గోవర్ధన్ అరాచకాల వల్ల కృష్ణపట్నం కంటైనర్ వెళ్లిపోవడం బాధాకరమని బాధ్యత కుటుంబాలకి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం రాగానే తగిన న్యాయం చేస్తామని సోమిరెడ్డి తెలిపారు.

మొదటి రోజు 69.24శాతం పింఛన్లు పంపిణీ:ఎంపిడిఓ

విశాలాంధ్ర- రాపూరు : రాపూరుమండలంలో 6695 పెన్షన్లు లకు 4595 పెన్షన్లు పంపిణీ చెయడం జరిగిందని రాపూరు ఎంపిడిఓ గంగయ్య తెలి యజేసారు. ఈసందర్భంగా గంగ య్య మాట్లాడుతు. పెన్షన్ల పంపిణి లో మొదటి రోజైన బుధవారం మం డలంలోని 21 గ్రామ పంచాయతీల లలోని 18 సచివాలయాలోని అన్ని గ్రామాల్లో వున్న పెన్షన్ లబ్దిదారులు మొత్తం 6695 ఉండగా మొదటి రో జు అయిన బుధవారం ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 7 గంటల వరకు పంపిణి చెసిన పెన్షన్లు 4595 మంది లబ్దిదారులకు 69.24/శాతం మందికి అందజెయడం జరిగిందిని, రాలెని వృద్ధులకు,వికలాంగులకు ఇంటి వద్దనె పంపిణి చెయడం జరి గిందని ఎండ తీవ్రతను దృష్టిలో ఉం చుకొని త్రాగునీరు షామియానా లు వెసి పెన్షన్ తీసుకునే లబ్దిదారు లకు ఎటువంటి ఇబ్బందులు లేకుం డా గ్రామ సచివాలయం ఉద్యోగస్తు లు ఏర్పాటు చేశారని గురువారం ఉదయం 7 గంటల నుండె పంపిణి చెయడం జరుగుతుందని మండల పరిషత్ అధికారి సి గంగయ్య తెలి పారు.

ఫార్మా యూనివర్సిటీ ఏర్పాటుకు చర్యలు

: విజయ్ సాయి రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : రాంమూర్తి నగర్లోని రామచంద్ర కళ్యాణ మండపంలో ఫార్మసిస్టుల ముఖాముఖి కార్యక్రమంలో నెల్లూరు ఎంపి అభ్యర్థి విజయసాయిరెడ్డి, కావలి ఎమ్మెల్యే అభ్యర్థి రామిరెడ్డి ప్రతాప్ రెడ్డి, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డి మాట్లాడుతూ నెల్లూరు పార్లమెంట్ పరిధిలో ప్రతి ఆర నెలలకు ఒకసారి జాబ్ మేళాలు నిర్వహిస్తామన్నారు. రాజ్యసభ సభ్యుడిగా అయ్యాక ఫార్మా డి విద్యార్థులకు ఉద్యోగ కల్పన,గుర్తింపు ఇవ్వాలని అప్పుడు కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి హర్షవర్ధన్ కి విజప్తి చేశానని వివిధ కేటగిరీల ఉద్యోగాలకు ఫార్మడి వారికి అవకాశం కల్పించడం జరిగింది. కళాశాలలో అధ్యాపకుల ఖాళీల భర్తీకి కూడా వీరికి అవకాశం వచ్చేలా కృషి చేశామన్నారు. ఫార్మాడి విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు కోసం కృషి చేస్తానని అన్నారు. ఏపీలో ఆరోగ్య శాఖ లో తాజాగా ఫార్మ విద్యార్థులకు అవకాశం కల్పించిందన్నారు. ఫార్మా యూనివర్సిటీ ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకోవడం జరుగు తుందని మెడికల్ యూనివర్సిటీ లాగా ఫార్మసీ యూనివర్సిటీ చేయాలని ఉద్దేశ్యం తమ ప్రభుత్వానికి ఉందన్నారు.

కందుకూరులో పోలీసు కవాతు

విశాలాంధ్ర- కందుకూరు రూరల్: ఎన్నికలు సమీపిస్తున్న వేళ కందుకూర్ టౌన్ పోలీస్ వారు పట్టణ ప్రజలకు మేమున్నామని భరోసా ఇస్తూ పోలీస్ కవాతు నిర్వహించారు. శాంతి భద్రతలకు ఎటువంటి అగాతం కలగకుండా పట్టణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలు భయభ్రాంతులకు గురికాకుండా ఉండేందుకు ఈ కవాతు నిర్వహించారు. టౌన్ ఎస్ఐ మాట్లాడుతూ ఎవరైనా టౌన్ లో అపరిచిత వ్యక్తులు కనబడిన అనుమానాస్పద వ్యక్తులు తిరుగుతున్న మాకు సమాచారం తెలియజేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో కందుకూర్ టౌన్ ఎస్ఐ ఆనంద్ భాస్కర్ మరియు వారి సిబ్బంది పాల్గొన్నారు